## జాతకం

వీరు వాతావరణమునసరించి జీవింతురు. పరిస్థితుల కనుగుణముగా మారు స్వభావము కలిగి యుందురు. ఊహ ప్రపంచమున జీవించు చుందురు. సంతోషమునకు, దుఃఖమునకు త్వరితముగా లొంగిపోవుదురు. జలమందు ఆసక్తి అధికముగా నుండును. జల సమీప ప్రదేశములందు వీరు అభివృద్ధిలోనికి రాగలరు. మనస్సు న్యాయబద్ధమై యుండును. దర్మమార్గమునందు ఆసక్తి కలిగియుందురు. ఏకాగ్రత, ధ్యానము, ఏకాంతము వీరికి ఇష్టము. ఇతరులను బాధపెట్టుట కిష్టపడరు. సుకుమార భావన, సున్నిత ప్రవర్తన కలిగియుండి అనారోగ్యములకు అవకాశమున్నది. వీరు దురలవాట్లకు లోబడకుండ జాగ్రత్తపడవలసి యున్నది. వీరి శరీరము బలహీనమై యుండును. మత విషయములందు ఆసక్తి కలిగి యుందురు. వృధాకాలయాపన చేయక ఏదో ఒక పని చేయుచుందురు. చిన్నతనంలో అనేక గండములు దాటిపోవును. శత్రువుల వలనగాని, కలహముల వలన గాని కొంత నష్టమునకు అవకాశము గలదు. పరోపకార పరాయణ వీరిల అధికముగా నుండును. వీరు ఇతరులకు త్వరితముగా లొంగిపోవుదురు. ఇతరులను త్వరితముగా నమ్మి వారి వలన మోసపోవుదురు. వీరికి కణతలు ఏర్పడు నవకాశము కలదు. వీరికి మలకోశము, ఆమ్లకోశము నకు సంబంధించిన అనారోగ్యములుండుటకు అవకాశమున్నది. వీరికి ఆకస్మిక లాభములు కలుగుటకు అవకాశము గలదు.

# మీన రాశి లక్షణాలు

ఇతరులను కష్టపెట్టకుండగనే వారిలో క్రమశిక్షణ, సంస్కారము తీసుకొని రాగలరు. ఇతరుల ధనముగాని, వస్తువులనుగాని అభిలషించరు. ఇతరులయందు దుర్గుణములను గమనించి వారిని ఉపేక్షింతురేగాని శిక్షింపరు. వారికి దూరముగా నుండుటకు యత్నింతురు. ఎవరి యందును పగగాని, ద్వేషముగాని వీరికుండవు. ఒకే పర్యాయము అనేక వ్యాసంగములందు పాల్గొని సతమత మగుచుందురు. వీరు ఏ పనియందైనను అధిక భాగము విజయము సాధింపగలరు. కాలము యొక్క విలువ గుర్తించి క్రమబద్ధమై జీవనము గడిపెదరు. వీరికి వాగ్ధాటి, రచనా చాతుర్యము అధికముగా నుండును. శాస్త్ర పాండిత్యము, కళాప్రావీణ్యము వీరికుండును. ఆవేశము పాలు ఎక్కువ. మనసులోని మార్పులను పైకి ప్రదర్శింపకుండ జాగ్రత్త సంపాదింపబడినది మాత్రమే బాగుగా ఉపకరించును. వీర ప్రయాణములందు ఆసక్తి కలిగి యుందురు. బంధుమిత్రుల సహకారము అధికముగా నుండును. వీరు రెండు మూడు ధనాదాయ మార్గములు కలిగియుందురు. ఉద్యోగమందు కంటె స్వతంత్ర వృత్తిలో అధికముగా రాణింప గలరు. ఇతరులకు విజ్ఞానమునందించుట, సలహాలు నిచ్చుట వీరిలో కాననగును. వీరి సంతానము విద్య కొరకుగాని, వృత్తి కొరకుగాని విదేశములకు వెళ్ళు అవకాశమున్నది. ఇతరుల మనోభావములను గుర్తించు శక్తి వీరిలో నుండును. భవిష్యత్తు కూడ వీరి మనస్సుకు స్పురించుచుండును. వీరికి సన్మానములు జరుగును.

వీరిలో సానుభూతితో కూడిన అమాయకత్వ ముండును. ఒడిదుడుకులు లేని జీవితమునందు ఆసక్తి కలిగియుందురు. ఆలోచనాశక్తి అధికముగా నుండి విషయ నిర్ణయమునందు అనిశ్చిత పరిస్థితిని పొందుట కూడ కాననగును. వీరికి నరముల బలహీనత అజీర్ణము మొదలగు వీరు జీవితములో న్యాయమునకు ప్రాముఖ్యము నిచ్చెదరు. వీరికి అదృష్టములు కలసి వచ్చినను ఆటంకములు కలుగుచుండును. వీరిలో ఇతరుల కొరకు తాము కష్టపడు లక్షణముండును. వీరు ధనమునందు స్వాతంత్ర్యము లేని వారివలె ప్రవర్తింతురు. ఇతరుల ధనమును ఆశింపరు. తన ధనము కూడా ఇతరుల ధనమువలె కాపాడుచుందురు. కుటుంబ సభ్యుల కొరకు, ఏదైనా పరోపకారము కొరకు ఖర్చు చేసినంత చొరవగా తనకు మాత్రమే సంబంధించిన ఖర్చులు చేయరు. బంధుప్రీతి, సోదరప్రీతి అధికముగా నుండును. వీరి త్యాగము వలన ఒక వ్యక్తి అభివృద్ధిలోనికి వచ్చును. వీరికి తల్లియందు కంటె తండ్రియందు అధిక ప్రీతి యుండును. సంతానమును ఉన్నతులుగా చక్కదిద్దుటలో ప్రజ్ఞ కలిగియుందురు. వృత్తియందు గౌరవము, శ్రద్ధ కలిగియుందురు. వీరి సలహాలు ఇతరులకు అభివృద్ధి కలిగించును.

### సమస్యలు – సమాధానాలు

నా పుట్టిన తేదీ 11.9.88, మధ్యాహ్నం 12.50. నేను బి.టెక్ (సివిల్) పూర్తిచేశాను. నాకు గవర్నమెంట్ ఉద్యోగ యోగం ఉన్నదా? ఏ రంగంలో స్థిరపడతాను?

– వరుణ్, రాజమండ్రి

మీది వృశ్చిక లగ్నం, ధనుస్సు రాశి మీకు 2013 నవంబర్ తరువాత బానే ఉంది. ఈలోగా కెంపు, పుష్యరాగం కలిపి (దాదాపు 2 సెంట్స్) కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి. వాయువ్యం పనికిరాదు, గవర్నమెంట్ అవకాశం తక్కువ. ప్రైవేట్‌గానే వృత్తి ఉంటుంది.

★★★

మేడమ్! నేను 1-2-1956 ఉదయం జన్మించాను. మేం ఇల్లు ఎప్పుడు కట్టుకుంటాం. మాకు ఏ దిశ బాగుటుంది.

– వీణారాణి, నెల్లూరు

మీరు పుట్టిన సమయం సరిగ్గా ఇవ్వలేదు. మీరు హస్త మూడవ పాదం, కన్యారాశి, మకరలగ్నంలో పుట్టారు. మీకు పశ్చిమ, ఉత్తర దిశలు అనుకూలంగా ఉంటాయి. దక్షిణ ద్వారాన్ని వదిలివేయండి.

★★★

నేను 13-12-1986వ సంవత్సరం, ఉదయం 11.40 నిమిషాలకు పుట్టాను. నాకు వివాహం ఎప్పుడు జరిగే అవకాశం ఉన్నది. ఉద్యోగం వచ్చే సమయం కూడా చెప్పగలరు. మంచి పరిహారాలు తెలియజేయండి.

– అమరేందర్, విశాఖపట్నం

మీది భరణి, 4వ పాదం, కుంభలగ్నం. వివాహ విషయంలో మీకు ప్రస్తుతం అనుకూల సమయం. మీకు ఆగ్నేయ దిశ సరిపడదు. నీలం, పచ్చ కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించాలి.

మీ సందేహాలని క్లుప్తంగా
(మనిషికి 1 (ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్కు ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................

పుట్టిన తేదీ : ..................................

పుట్టిన సమయం : ..................................

పుట్టిన ఊరు (మండలం) : ..................................

ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

16-06-2013 నుండి 22-6-2013



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

మీ సంతానంలో ఒకరు చెడ్డవ్యక్తులతో స్నేహం చేస్తున్నారనే వార్త మీకు ఆందోళన కలిగిస్తుంది. అక్రమ ధనం సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి నిరోధకం శాఖ దాడులు ఎదుర్కోవలసి వస్తుంది. పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

మాతృవర్గం వారితో విరోధం. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు. స్థిరాస్తుల అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తారు. స్త్రీలతో విరోధం. సంతానం యొక్క భవిష్యత్తు కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

సాంకేతిక విద్యనభ్యసించిన విద్యార్థులకు మంచి వేతనంతో గుర్తింపు పొందిన సంస్థలలో ఉద్యోగం లభిస్తుంది. ప్రేమికుల మధ్య వున్న మనఃస్పర్థలు తొలగిపోతాయి. భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి, ఆశ్లేష** (హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

స్నేహితులను కలుసుకుంటారు. వృత్తిరీత్యా ప్రయాణాలు చేయాల్సివస్తుంది. ఉద్యోగస్తులకు ఇష్టంలేని బదిలీలు జరుగవచ్చు. బంధువుల మధ్య గొడవలు గృహంలో అశాంతికి కారణం అవుతాయి.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

వ్యక్తిగత అవసరాలకు నూతన సిబ్బందిని నియమించుకుంటారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. అనుకోని సంఘటనలు జరుగవచ్చు. ప్రమాదకరమైన వార్తలు వింటారు.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,** (టో, పా, పీ, పూ, షా, ణా, ఠా, పే, పో)

వైద్య, న్యాయవాదా వృత్తిలో ఉన్నవారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. కోర్టు విషయాలలో వాయిదా కోరడం మంచిది. శుభకార్య ప్రయత్నాలు ఏదో కారణం వలన వాయిదా పడతాయి. కళాకారులకు ఆధ్యాత్మిక రంగంలో వున్నవారికి అభివృద్ధి కలుగును.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. పూజ్యులైన గురువులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు అతి కష్టం మీద చెల్లిస్తారు.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

ధనాదాయం ఆనందకరంగా వుంటుంది. పాతబాకీలు రద్దు చేయబడతాయి. విద్యార్థులు కొంత నిరుత్సాహ పడాల్సివుంటుంది. అగ్రిమెంట్లపై సంతకాలు చేసేటప్పుడు జాగ్రత్త వహించండి. ప్రమాదకరమైన ఇబ్బందులు ఎదురువవచ్చు. స్థల మార్పిడి జరుగుతుంది.



**ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

ఉగ్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ లభిస్తుంది. వ్యాపార భాగస్తులు చెడ్డవారి ప్రోత్సాహంలో మీకు వ్యతిరేకంగా పనిచేస్తారు. గతంలో చేసిన పొరపాట్లకు పెద్దమొత్తంలో మూల్యం చెల్లించాల్సి వస్తుంది.



**మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥** (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

జాగ్రత్తగా వుండండి. ఇతరుల గొడవలలో తలదూర్చవద్దు. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోండి. మీ సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధి, గౌరవం కలుగుతుంది. అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు.



**కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

మానసికంగా దూరం అవుతున్నాం అనే భావనకు గురవుతారు. అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. శుభకార్య ప్రయత్నాలు నెరవేరతాయి.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. జీవితభాగస్వామి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది.